# ట్యాంకులో 2/3వ వంతు నిండటానికి పట్టే కాలం?

**1. In an election between two candidates, one got 55% of the total valid votes, 20% of the votes were invalid. If the total number of votes was 7500, the number of valid votes that the other candidate got, was:**

**ఇద్దరు అభ్యర్థులు పాల్గొన్న ఒక ఎన్నికలో, చెల్లిన ఓట్లలో 55% ఒకనికి పడ్డాయి. 20% ఓట్లు మురిగిపోయినాయి. మొత్తం ఓట్ల సంఖ్య 7500, అయితే, రెండో అభ్యర్థికి ఎన్ని సక్రమమైన ఓట్లు పడ్డాయి?**

a) **2700** b) 2900
c) 3000 d) 3100

చెల్లిన ఓట్లు + చెల్లని ఓట్లు = 100%

దత్తాంశం ప్రకారం 20% చెల్లనిఓట్లు

అనగా 80% ఓట్లు చెల్లుతాయి.

ఇందులో ఒక వ్యక్తికి 55% వచ్చాయి.

అనగా 55% of 80% $= \frac{55}{100} \times 85 = 44\%$

ఓడిన అభ్యర్థికి వచ్చిన ఓట్లు = 36%

100 % —— 7500

36% —— ?

$= \frac{36 \times 500}{100}$

$= 2700$

**Alter**

$7500 \times \frac{80}{100} \times \frac{45}{100} = 2700$

$\rightarrow (100-20)\%$

$\rightarrow (100-55)\%$

**2. Mr. Gagan Rathee deposits an amount of Rs. 96,000 to obtain compound interest at the rate of 10. p.c.p.a. for 3 years. What total amount will Mr. Gagan Rathee get at the end of 3 years ?**

**రూ॥96,000/-ల అసలు పై సంవత్సరంకు 10% వడ్డీ రేటుతో 3 సంవత్సరాల కాలనికి లభించే చక్రవడ్డీతో కలిపి మొత్తం ఎంత అగును?**

a) Rs. 1,24,776 b) Rs. 1,25,776
c) Rs. 1,26,776 d) **Rs. 1,27,776**

**సమాధానము : d**

వివరణ:

$96000 \times \frac{110}{100} \times \frac{110}{100} \times \frac{110}{100} = \text{Rs.}1,27,776$

**3. A bag contains notes of Rs.10, Rs.20 and Rs.50 in the ratio of 1:3:5. If the total value of money in the bag is Rs.1920, find the number of Rs.20 notes.**

**ఒక బ్యాగులో రూ॥ 10/-, రూ॥20/-, మరియు రూ॥50/-ల కాగితపు నోట్లు 1:3:5 నిష్పత్తిలో కలవు. ఆ బ్యాగులోని మొత్తం డబ్బు విలువ రూ॥ 1920/- అయితే ఆ బ్యాగులోని రూ॥20/-ల కాగితాల నోట్ల సంఖ్య ఎంత ?**

a) **18** b) 12
c) 30 d) 6

**సమాధానము : a**

వివరణ:

| | Rs.10 | Rs.20 | Rs.50 |
|---|---|---|---|
| నోట్లు→ | 1 : | 3 : | 5 |
| విలువ→ | 10 : | 60 : | 250 |

మొత్తం విలువ = Rs. 1920

10 + 60 + 250 = 320

320 —— 1920

3 —— ?

$= \frac{3 \times \overset{6}{\cancel{192}}\cancel{0}}{\cancel{32}\cancel{0}}$

= Rs. 18

పోటీ పరీక్షల ప్రత్యేకం

**4. A sells an article which costs him Rs.400 to B at a profit of 20%. B then sells it to C, making a profit of 10% on the price he paid to A. How much does C pay B?**

**రు.400 ఖరీదు చేసే వస్తువును ఎ 20% లాభంతో బికి అమ్మగా బి తను ఎకి ఇచ్చిన ధరపై 10% లాభం వేసుకొని దానిని సికి అమ్మాడు. బికి సీ చెల్లించిన సొమ్ము ?**

a) Rs.472 b) Rs.476
c) **Rs.528** d) Rs.532

**సమాధానము : c**

వివరణ:

$400 \times \frac{120}{100} \times \frac{110}{100} = \text{Rs.}528$

**RRB Group-D 2018**

**5. Pipe A and B can fill an empty tank in 7 and 10.5 hours respectively, while pipe B can empty a full tank in 5.25 hours. If all the three pipes are opened together when the tank is empty how long it take to fill 2/3 part the tank?**

నిండుగా ఉన్న ట్యాంకును ఎ మరియు సి అనే పైపులు వరుసగా 7 గంటలు మరియు 10.5 గంటలలో నింపగలవు. అదే విధంగా నిండుగా ఉన్న ట్యాంకును బి అనే పైపు 5.25 గంటలలో ఖాళీ చేయగలదు. మొదట ఆ ట్యాంకు ఖాళీగా ఉన్నప్పుడు మూడు పైపులను ఒకేసారి తెరిచినచో, ఆ ట్యాంకు లో 2/3వ వంతు ట్యాంకు నిండాటానికి పట్టుకాలము ?

a) 12 b) 15.75
c) 21 d) **14**

**సమాధానము : d**

**6. ఒక వర్తకుడు తన దగ్గర ఉన్న 1000/-లను రెండు భాగాలుగా చేసి అందులో ఒక భాగాన్ని 8% వేరొక భాగాన్ని 10% వడ్డీకి ఇచ్చెను. అయితే అతనికి ఆ డబ్బు మీద సం॥నికి వచ్చే సరాసరి వడ్డీ 9.2% ఉన్నట్లయితే 8% వడ్డీ రేటుకు ఇచ్చిన సొమ్ము ఎంత?**

**(L.I.C.A.A.0-2003)**

a) 500 b) 600
c) 400 d) 700

**సమాధానము : c**

వివరణ:

8% 10%
9.2%
0.8% 1.2%

2 : 3

8% వడ్డీకి ఇచ్చిన సొమ్ము

$= \frac{2}{5} \times 100$

$= 400/-$

**7. ఒక పాత్రలో 40% ఆల్కహాల్ ఉన్న విస్కీ ఉన్నది. ఈ విస్కీలో కొంత భాగం తీసివేసి దాని బదులుగా 19% ఆల్కహాల్ కలిగిన మరో రకం విస్కీని జాడిలో నింపారు. ఈ వచ్చే మిశ్రంలో 26%ఆల్కహాల్ ఉన్నట్టయితే ఎంత పరిమాణం జాడీలోని విస్కీని మార్పుచేసారు?**

**(S.S.S -1999)**

a) $\frac{3}{5}$ b) $\frac{1}{3}$

**c)** $\mathbf{\frac{2}{3}}$ d) $\frac{2}{5}$

**సమాధానము : c**

వివరణ:

40% 19%
26%
7% 14%

Replace చేయవలిసినది $\frac{2}{3}$

**8. ఒక పాత్రలో 40 లీ॥ పాలు ఉన్నాయి. దీనిలో నుంచి 4లీ॥ పాలు తీసేసి అంతే నీరు కలిపాడు. ఇంకా రెండుసార్లు ఈ ప్రకారంచేశాడు. ఈ వచ్చే మిశ్రమంలోని పాల పరిమాణం?**

**(S.S.C -2009)**

a) 26.34లీ॥ b) 27.36 లీ॥
c) 28 లీ॥ d) **29.16 లీ॥**

సమాధానము : d

వివరణ:

ఒక పాత్రలో ఉన్న x యూనిట్ల ద్రవం నుంచి y యూనిట్లను తొలగించి, దానితో సమాన పరిమాణం నీరు కలిపాము అనుకొనుము.

ఈ ప్రక్రియ n సార్లు జరిగితే మిశ్రమంలోని శుద్ధ ద్రవం

$= \left[x\left(1-\frac{y}{x}\right)^n\right]$ units

$= \left[40\left(1-\frac{4}{40}\right)^3\right] = 29.16 \text{ Liters}$

**9. The value of $\frac{\operatorname{cosec}15^o - \sec 15^o}{\operatorname{cosec}15^o + \sec 15^o}$ is**

$\frac{\operatorname{cosec}15^o - \sec 15^o}{\operatorname{cosec}15^o + \sec 15^o}$ యొక్క విలువ

a) $\frac{1}{\sqrt{3}}$ b) $\sqrt{3}$

c) $\frac{\sqrt{2}-1}{2\sqrt{2}}$ d) $\frac{\sqrt{2}+1}{2\sqrt{2}}$

సమాధానము : a

వివరణ:

$\frac{\operatorname{cosec}15^o - \sec 15^o}{\operatorname{cosec}15^o + \sec 15^o}$

$= \frac{\operatorname{cosec}15^o\left(1-\frac{\sec 15^o}{\operatorname{cosec}15^o}\right)}{\operatorname{cosec}15^o\left(1+\frac{\sec 15^o}{\operatorname{cosec}15^o}\right)}$

$= \frac{1-\frac{\sin 15^o}{\cos 15^o}}{1+\frac{\sin 15^o}{\cos 15^o}}$

$= \frac{1-\tan 15^o}{1+\tan 15^o}$

$= \frac{\tan 45^o - \tan 15^o}{1+\tan 45^o.\tan 15^o}$ (Since $\tan 45^o = 1$)

$= \tan(45^o - 15^o) = \tan 30^o = \frac{1}{\sqrt{3}}$

**10. $\cos\theta + \sec\theta = 4$, then the value of $\frac{\cos^4\theta + 1}{\cos^2\theta} =$**

**$\cos\theta + \sec\theta = 4$ అయితే, యొక్క విలువ $\frac{\cos^4\theta + 1}{\cos^2\theta} =$**

a) 18 b) **14**
c) 16 d) 20

సమాధానము : b

వివరణ:

Given, $\cos\theta + \sec\theta = 4$...........(1)

Now, $\frac{\cos^4\theta + 1}{\cos^2\theta} = \frac{\cos^4\theta}{\cos^2\theta} + \frac{1}{\cos^2\theta}$

$= \cos^2\theta + \sec^2\theta$

$(1)^2 \Rightarrow \cos^2\theta + \sec^2\theta + 2\cos\theta.\sec\theta = 16$

$\Rightarrow \cos^2\theta + \sec^2\theta + 2 = 16$

$\Rightarrow \cos^2\theta + \sec^2\theta = 14$

విజేత

For Feedback...
vijetha.nt@gmail.com



BV Ramana
Director, AKR Study circle
Tandur, Vikarabad
9441022571

# అసలు + వడ్డీ = అసలు

**వడ్డీని అసలుకు కలిపేసి దానిపై వడ్డీ వేసి దాన్ని మళ్లీ అసలుగా మార్చి వడ్డీ వేస్తుంటారు. తిప్పి తిప్పి లెక్కిస్తారు కాబట్టి దాన్ని చక్రవడ్డీ అన్నారు. తీసుకున్న అప్పు తీర్చే వరకు ఆ చక్రం తిరుగుతూనే ఉంటుంది. అరిథ్‌మెటిక్ అధ్యయనంలో అభ్యర్థులు ఈ లెక్కల గురించి తెలుసుకోవాలి. బాగా ప్రాక్టీస్ చేసి నోటితోనే గణించగలిగిన స్థాయికి చేరాలి.**

## చక్రవడ్డీ

వడ్డీని కొంతకాలానికి లెక్కించి దాన్ని అసలుకు కలిపితే వచ్చే మొత్తాన్ని తర్వాతి కాలానికి అసలుగా తీసుకొని లెక్కించడాన్ని చక్రవడ్డీ అంటారు.

అసలు = P, వడ్డీరేటు (సంవత్సరానికి) = R%, కాలం T = n సంవత్సరాలు, మొత్తం = A అనుకుంటే

★ ప్రతి సంవత్సరానికి వడ్డీని లెక్కిస్తే:

మొత్తం (A) $= P\left(1+\frac{R}{100}\right)^n$

★ ప్రతి ఆరు నెలలకు వడ్డీని లెక్కిస్తే:

$A = P\left(1+\frac{R}{200}\right)$

★ ప్రతి మూడు నెలలకు వడ్డీని లెక్కిస్తే:

$A = P\left(1+\frac{R}{400}\right)$

★ ఒకవేళ కాలం భిన్న రూపంలో ఉంటే

$n = 1\frac{1}{2}, 2\frac{1}{2}, 3\frac{1}{2}, .....$

అయితే $A = P\left(1+\frac{R}{100}\right)^2\left(1+\frac{R}{200}\right)$

$n = 1\frac{1}{4}, 2\frac{1}{4}, 3\frac{1}{4}, .....$

అయితే $A = P\left(1+\frac{R}{100}\right)^2\left(1+\frac{R}{400}\right)$



రచయిత
బిజ్జల విష్ణువర్ధన్ రెడ్డి
డైరెక్టర్, అక్షర స్టడీ సర్కిల్

★ భిన్న సంవత్సరాలకు భిన్న వడ్డీరేటు ఉంటే $R_1\%, R_2\%, R_3\%$, .... వరుసగా 1వ, 2వ, 3వ సంవత్సరాలకు వడ్డీ అయితే

$A = P\left(1+\frac{R_1}{100}\right)\left(1+\frac{R_2}{100}\right)\left(1+\frac{R_3}{100}\right)......$

## మాదిరి సమస్యలు

**1.** ప్రతి ఏడాదికి వడ్డీ లెక్కించే విధంగా రూ.20,000 అసలుపై 3 సంవత్సరాల్లో 10% వడ్డీరేటుతో వచ్చే చక్రవడ్డీ ఎంత?

1) రూ.6540 2) రూ.6620
3) రూ.6800 4) రూ.6360

**జవాబు:** 2

**సాధన:** దత్తాంశం ప్రకారం P = రూ.20,000

R = 10%, n = 3 సంవత్సరాలు

పై విలువలను $A = P\left(1+\frac{R}{100}\right)^n$ లో ప్రతిక్షేపించగా

$A = 20000\left(1+\frac{10}{100}\right)^3 = 20000\left(\frac{100+10}{100}\right)^3$

$= 20000 \times \frac{110}{100} \times \frac{110}{100} \times \frac{110}{100}$

$A = 1331 \times 20$ ($\therefore 11^3 = 1331$)



### ఆర్ఆర్‌బీ పరీక్షల ప్రత్యేకం
### అరిథ్‌మెటిక్

A = రూ.26620

వడ్డీ = మొత్తం − అసలు

= 26620 − 20000 = రూ.6620

**2.** ఒక వ్యక్తి రూ.800 ను 5% వడ్డీతో చక్రవడ్డీకి ఇవ్వగా అది ఎన్నేళ్లలో రూ.882 అవుతుంది?

1) ఒక సంవత్సరం 2) 3 సంవత్సరాలు
3) 2 సంవత్సరాలు 4) 4 సంవత్సరాలు

**జవాబు:** 3

**సాధన:** P = 800, R = 5%, A = 882 లను

$A = P\left(1+\frac{R}{100}\right)^n$ లో ప్రతిక్షేపించగా

$882 = 800\left(1+\frac{5}{100}\right)^n$

$\Rightarrow \frac{882}{800} = \left(100+\frac{5}{100}\right)^n \Rightarrow \frac{441}{400} = \left(\frac{21}{20}\right)^n$

$\left(\frac{21}{20}\right)^2 = \left(\frac{21}{20}\right)^n$ ($\because 21^2 = 441, 20^2 = 400$)

భూములు సమానం కాబట్టి ఘాతాలు సమానం

∴ n = 2 సంవత్సరాలు.

**3.** కొంత సొమ్మును చక్రవడ్డీకి ఇస్తే ఆ మొత్తం రెండేళ్లలో రూ.1600, మూడేళ్లలో రూ.1680 అవుతుంది. అయితే వడ్డీరేటును కనుక్కోండి.

1) 5% 2) 6% 3) 5.5% 4) 6.5%

**జవాబు:** 1

**సాధన:** వడ్డీరేటును R%, అసలును P అనుకుందాం

అప్పుడు $A = P\left(1+\frac{R}{100}\right)^{T=n}$ ....... (1)

దత్తాంశం ప్రకారం

$1600 = P\left(1+\frac{R}{100}\right)^2$ ....... (2)

$1680 = P\left(1+\frac{R}{100}\right)^3$ ....... (3)

సమీకరణం 3ను సమీకరణం 2తో భాగించగా

$\frac{1680}{1600} = 1 + \frac{R}{100}$

$\frac{R}{100} = \frac{1680}{1600} - 1$

$\Rightarrow \frac{R}{100} = \frac{1680-1600}{1600}$

$R = \frac{80}{1600} \times 100 = 5\%$

సంక్షిప్త పద్ధతి: $R\% = \frac{80 \times 100}{1600 \times 1} = 5\%$

**4.** రూ.25000 ను 4% వడ్డీరేటుతో చక్రవడ్డీకి ఇస్తే ఒక ఏడాది తర్వాత వచ్చే మొత్తం ఎంత? వడ్డీని ప్రతి 6 నెలలకు లెక్కించండి.

1) రూ.25980 2) రూ.26010
3) రూ.26100 4) రూ.26001

**జవాబు:** 2

**సాధన:** ఇచ్చిన లెక్క ప్రకారం ప్రతి 6 నెలలకు అంటే

$A = P\left(1+\frac{R}{200}\right)^T$

$A = 25000\left(1+\frac{4}{200}\right)^2$

$= 25000 \times \frac{204}{200} \times \frac{204}{200}$ = రూ.26010

**5.** రూ.1000 ని 10% వడ్డీరేటుతో చక్రవడ్డీకి ఇస్తే అది ఎన్ని సంవత్సరాల్లో రూ.1331 అవుతుంది?

1) 3 2) $2\frac{1}{2}$ 3) 2 4) $3\frac{1}{2}$

**జవాబు:** 1

**సాధన:** దత్తాంశం ప్రకారం

$A = P\left(1+\frac{R}{100}\right)^{T=n}$

$1331 = 1000\left(1+\frac{10}{100}\right)^T = 1000\left(\frac{11}{10}\right)^T$

$\left(\frac{11}{10}\right)^T = \frac{1331}{1000} = \left(\frac{11}{10}\right)^3$

T = 3 (భూములు సమానం కాబట్టి ఘాతాలు కూడా సమానం)

**6.** 4% చక్రవడ్డీ రేటుతో తీసుకున్న రూ.2550 రుణాన్ని రెండు సమాన వార్షిక వాయిదాల్లో చెల్లిస్తే సంవత్సరానికి ఎంత వాయిదా చెల్లించాలి?

1) రూ.1275 2) రూ.1283
3) రూ.1352 4) రూ.1377

**జవాబు:** 3

**సాధన:** ప్రతి వాయిదా విలువ $x$ అనుకుందాం.

(ఒక సంవత్సరం తర్వాత $x$ ప్రస్తుత విలువ) + (2 సంవత్సరాల తర్వాత $x$ ప్రస్తుత విలువ) = 2550

$\frac{x}{\left(1+\frac{4}{100}\right)} + \frac{x}{\left(1+\frac{4}{100}\right)^2} = 2550$

$\frac{x}{\left(\frac{26}{25}\right)} + \frac{x}{\left(\frac{26}{25}\right)^2} = 2550$

$\frac{25x}{26} + \frac{625x}{676} = 2550$

$\frac{650x + 625x}{676} = 2550$

$1275x = 2550 \times 676$

$x = \frac{2550 \times 676}{1275}$ = రూ.1352

**7.** కొంత సొమ్మును 6% వడ్డీరేటుతో చక్రవడ్డీ, బారువడ్డీకి ఇస్తే రెండు సంవత్సరాల తర్వాత వడ్డీల మధ్య తేడా రూ.27 అయితే అసలు ఎంత?

1) రూ.5000 2) రూ.5500
3) రూ.7000 4) రూ.7500

**జవాబు:** 4

**సాధన:** $P = D \times \left(\frac{100}{R}\right)^2$ ..... 2 సంవత్సరాలకు మాత్రమే

$= 27 \times \frac{100}{6} \times \frac{100}{6}$ = రూ.7500

**8.** రూ.4000 ను రెండు సంవత్సరాల కాలానికి చక్రవడ్డీ, బారువడ్డీకి ఇస్తే వాటి మధ్య తేడా రూ.160. అయితే వడ్డీరేటు ఎంత?

1) 15% 2) 20% 3) 25% 4) 32%

**జవాబు:** 2

**సాధన:** తేడా = $Pr^2 \Rightarrow 160 = 4000 \times r^2$

$r^2 = \frac{160}{4000}$

$r^2 = \frac{1}{25} \Rightarrow r = \frac{1}{\sqrt{25}} = \frac{1}{5}$

వడ్డీరేటు $= \frac{1}{5} \times 100 = 20\%$

**9.** కొంత సొమ్మును 15% వడ్డీరేటుతో చక్రవడ్డీ, బారువడ్డీకి ఇస్తే 3 సంవత్సరాల తర్వాత వడ్డీల మధ్య తేడా రూ.567 అయితే రెండేళ్ల తర్వాత వాటి మధ్య తేడా ఎంత?

1) రూ.120 2) రూ.150
3) రూ.180 4) రూ.210

**జవాబు:** 3

**సాధన:** $P = \frac{D \times 10^6}{R^2(300+R)}$ ...... 3 సంవత్సరాలకు మాత్రమే

$P = \frac{567 \times 1000000}{(15)^2(300+15)} = \frac{567 \times 1000000}{225 \times 315}$

= 8000

రెండు సంవత్సరాల తర్వాత తేడా

$P = D \times \left(\frac{100}{R}\right)^2 \Rightarrow D = P \times \left(\frac{R}{100}\right)^2$

$= 8000 \times \frac{15}{100} \times \frac{15}{100} = 45 \times 4$ = రూ.180

## ప్రాక్టీస్ ప్రశ్నలు

**1.** కొంత సొమ్మును చక్రవడ్డీకి ఇస్తే నాలుగేళ్లలో 3 రెట్లు అవుతుంది. అయితే అదే సొమ్ము 27 రెట్లు అవడానికి ఎంత కాలం పడుతుంది?

1) 8 సంవత్సరాలు 2) 12 సంవత్సరాలు
3) 24 సంవత్సరాలు 4) 36 సంవత్సరాలు

**2.** 5% చక్రవడ్డీకి తీసుకున్న రూ.1025 రుణాన్ని రెండు వాయిదాల్లో చెల్లిస్తే ప్రతి వాయిదాలో ఎంత చెల్లించాలి?

1) రూ.550 2) రూ.551.25
3) రూ.560 4) రూ.560.75

**3.** 5% చక్రవడ్డీకి తీసుకున్న రుణాన్ని ప్రతి వాయిదా రూ.882 చొప్పున రెండు వాయిదాల్లో చెల్లిస్తే తీసుకున్న రుణం ఎంత?

1) రూ.1620 2) రూ.1640
3) రూ.1680 4) రూ.1700

**4.** రూ.18000ను రెండేళ్ల కాలానికి చక్రవడ్డీ, బారువడ్డీకి ఇస్తే వడ్డీల మధ్య తేడా రూ.405 అయితే వడ్డీరేటు ఎంత?

1) 10% 2) 12% 3) 15% 4) 18%

**సమాధానాలు:** 1-2; 2-2; 3-2; 4-3.